అబ్దుల్‌నాగారంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా

జనగామలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా, కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

స్టేషన్‌ఘన్‌పూర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

పాలకుర్తిలో నివాళులర్పిస్తున్న నాయకులు

బాబాసాహెబ్ ఆశయాలను కొనసాగించాలి

బచ్చన్నపేట, ఏప్రిల్ 14 : రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకెళ్లాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నాగిరెడ్డిపల్లిలో యువచైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో పల్లా మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మంగోలు ఆనంద్, ప్రధాన కార్యదర్శి ఇరుగు ప్రకాశ్, శేఖర్, మంగోలు కృష్ణ, బాబు, సురేశ్, కోశాధికారి మంగోలు నవీన్, దయాకర్, సహాయ కార్యదర్శి మంగోలు భద్రి, అరుణ్, ప్రచార కార్యదర్శి పికిలి విజేందర్, ముచ్చనపల్లి రవి, మాజీ సర్పంచ్ భవాని శశిధర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బూడిద శ్రీనివాస్ గౌడ్, జేరిపోతుల పరుశరాములు పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గంలో పయనించాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అబ్దుల్ నాగారంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, విగ్రహ దాత అర్జుల సంపత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అర్జుల రమతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందన్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్‌ను మళ్లీ సీఎంగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి అనిత, భూక్యా జూంలాల్ నాయక్, నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, ఏడెల్లి శ్రీని వాస్, ఎండీ గౌస్, అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు కాతా బాలయ్య, ఉప అధ్యక్షు డు చింతల రమేష్, కార్యదర్శి చింతల సురేశ్‌బాబు, మేకల కిష్టయ్య, ఎల్లయ్య, భోగ శ్రీనివాస్,భాష బోయిన రాజు,సందీప్ పాలొన్నారు.

నీలా మృతికి మాజీ మంత్రి ఎర్రబెల్లి సంతాపం

మృతురాలి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్నమాజీ మంత్రి ఎర్రబెల్లి

కొడకండ్ల, ఏప్రిల్ 14 : మండలంలోని నీలిబండ తండాలో రెండు రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడిన ఏఆర్ కానిస్టేబుల్ గుగులోత్ నీలా మృతికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంతాపం తెలిపారు. సోమవారం ఆయన మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందే రామోజీ, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, మాజీ ఎంపీపీ ధరవత్ జ్యోతి, బీఆర్ఎస్ నాయకులు మేటి సోమరాములు, దీకొండ వెంకటేశ్వర్ రావు, దేశగాని సతీశ్, సోమాని నాయక్, మహేశ్‌నాయక్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలు వద్దు.. ఆరోగ్యమే ముద్దు

పాలకుర్తి, ఏప్రిల్ 14: మద్యం, మాదక ద్రవ్యాలు వద్దు.. ఆరోగ్యమే ముద్దు అని సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరెంట్ల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని సంతలో మాదక ద్రవ్యాలపై వినూత్న ప్రచారం నిర్వహించారు. ప్రభాకర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. దూమపానం మద్యపానంతో పోలిస్తే డ్రగ్స్ వందల రేట్లు ప్రమాదకరమన్నారు.

దళితరత్న అవార్డు గ్రహీత మల్లేశ్‌కు సన్మానం

దేవరుప్పుల, ఏప్రిల్ 14: మండల కేంద్రానికి చెందిన దళితరత్న అవార్డు గ్రహీత బండిపల్లి మల్లేశ్‌ను సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, దళిత సంఘాల నాయకులు వేర్వేరుగా సన్మానించారు. మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ విగ్రహవిష్కరణకు హాజరైన మల్లేశ్‌ను నాయకులు అభినందించారు. భవిష్యత్‌లోనూ మరిన్ని పురస్కారాలు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింత యాదగిరి, తెలంగాణ ఉద్యమ గాయకుడు చింత పరుశరాములు, జోగు ఐలమల్లు, అయిలయ్య, బాషిపాక ఏల్లేశ్, కత్తుల సుధాకర్, ఉప్పుల పరుశరాములు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE



★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

బచ్చన్నపేట, ఏప్రిల్ 14 : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత అన్నారు. సోమవారం మండలంలోని సాల్వాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పిన్నింటి కావ్యశ్రీరెడ్డి, మాజీ సర్పంచ్ బండకింది హరిబాబు గౌడ్, నా యకులు జంగిటి విద్యానాథ్, మాజీ ఎంపీటీసీ గూడెపు లతాశ్రీతిరుపతిగౌడ్, సీసీ కందుల నర్సింహులు, మహిళా సంఘా ల ప్రతినిధులు పద్మ, సోనీ, నవ నీత, ధనలక్ష్మి, వీవోఏ రేణుక తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం

జఫర్‌గఢ్, ఏప్రిల్ 14 : పోషకాహారంతోనే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ టీచర్ శారద అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో లబ్ధిదారుల మా డ్యూల్ లక్షణాలు, ప్రయోజనాలను వివరించే పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం నుంచి ఇస్తున్న పోషకాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బహుజనుల స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్

- బాబాసాహెబ్ ఆశయాలను సాధించాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- జిల్లాలో ఘనంగా అంబేద్కర్ జయంతి
- ప్రజాసంఘాలు, నేతల నివాళులు

జనగామ, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బహుజనులకు స్ఫూర్తి ప్రదాత అని, ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని పలువురు వక్తలు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పార్నంది వెంకటస్వామి అధ్యక్షతన షెడ్యూల్డ్ కులాల సంక్షేమశాఖ అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ నితిన్ చేతన్, ఆర్డీవో గోపిరామ్, ఉత్సవ కమిటీ సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో అసాధారణ ప్రతిభాశాలి అంబేద్కర్ పుస్తకాన్ని ఎమ్మెల్యే పల్లా, కలెక్టర్, డీసీపీ ఆవిష్కరించారు. అనంతరం పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి మార్గదర్శనం చేసిన అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వ్యక్తి కాదని, యావత్ భారతదేశ ఆస్తి అన్నారు. దళితులు విద్యాపరంగా, ఆర్థికంగా బలపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్న సంకల్పంతో మాజీ సీఎం కేసీఆర్ దేశం యావత్తు తెలంగాణ వైపు చూసేలా దళితబంధు అనే విప్లవాత్మక పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా హైదరాబాద్ నగర నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని వివరించారు. అంబేద్కర్ రాజ్యాంగపరంగా అందించిన అవకాశాలను వినియోగించుకొని ఉన్నత విద్యావంతులుగా ఎడగాలన్నదే తన కోరిక అని ఆయన అన్నారు.

అంబేద్కర్ మార్గంలో పయనిద్దాం : కలెక్టర్

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అడుగు జాడల్లో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధికారులు డాక్టర్ విక్రమ్ కుమార్, మాధవీ లత, సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ సీహెచ్‌రాజమౌళి, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు కందుకూరి ప్రభాకర్, దూసరి ధనలక్ష్మి, బానోత్ ధర్మ భిక్షం, ప్రధాన కార్యదర్శి కన్నారపు శివశంకర్, బొట్ల శేఖర్, గద్దల కిశోర్, గద్ద సాయికుమార్, కార్యదర్శి గజ్వేలి ప్రతాప్, పాలమాకుల జితేందర్, పత్రి నరసయ్య, వాంకుడోత్ అనిత, బక్క శ్రీను, కోశాధికారి సుద్దాల కుమార్ స్వామి, సహాయ కోశాధికారి, బత్తిని యాదయ్య సమన్వయ కమిటీ నుంచి పసుల ఏబెల్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లింగమూర్తి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ వంశీ, డాక్టర్ బాలాజీ, డాక్టర్ కరుణాకర్ రాజు, నీర్మాల రాములు, గిరిమల్లె రాజు, బొట్ల నర్సింగరావు, డాక్టర్ ప్రీతి దయాల్, గద్దల నర్సింగరావు , గాదెపాక రాంచందర్, మల్లిగారి రాజు, మల్లి గారి మధు, నక్క సురేష్, జోగు ప్రకాష్, రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గిరిమల్ల రాజు, ఉపాధ్యక్షుడు బొట్ల రమేశ్, బొల్లపల్లి శ్రీనివాస్, ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామలో అంబేద్కర్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా

నర్మెట మండలం వెల్దండ, బచ్చన్నపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

హంసాత్ ఫౌండేషన్ మజ్జిగ పంపిణీ..

అంబేద్కర్ జయంతి సందర్భంగా హం సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మహమ్మద్ యాకూబ్‌పాషా ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సలీం, జాంగిర్ హుస్సేన్, సాజిద్, అబ్దుల్ షకీల్, గులాం, జమాల్ షరీఫ్, కుర్రం హుస్సేన్. రిజ్వాన్, అమీర్, రామకృష్ణ, షఫీ, ఆజాం, ఫజల్, ఫసి, దూసరి ధనలక్ష్మి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గుడిసెవాసులకు వైట్‌అండ్ వైట్ యజమాని గజ్జి మధు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్, వంగ భీమ్ రాజు, చిక్కుడు నగేశ్, సాయి ప్రణవ్, వికాస్, శ్రీకాంత్, వెంకటేష్ పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్‌కు నివాళులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : నర్మెటలోని ప్రధాన చౌరస్తాలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేశారు. వెల్దండ, గండిరామవరం, మచ్చుపహాడ్, అమ్మాపురం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్మెటలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, నాయకులు కంతి రాజలింగం, ఎర్రుల ఏబ్నేజర్, గుడికందుల నరహరి, నక్కల రవి, కొన్నె ప్రసాద్, మేకల రాజు, ఎలబోయిన నరేష్, శ్రీకాంత్‌యాదవ్, ముక్కెర రామస్వామి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఎమ్మార్పీఎస్, బీఎస్పీ, గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంత్రి సత్తయ్య, నల్లగోని బాలకిషన్‌గౌడ్, వెంకటేశ్వర్లు, జేరిపోతుల మల్లేశం, అర్జున్, సాగర్, ఆనంద్, రమేశ్, పైస రాజశేఖర్, ఎల్లయ్య, ఆల్వాల రాజు, అఖిల్, మహేందర్, నర్సింహచారి, బెల్లంకొండ వెంకటేశ్, సందీప్, గుర్రపు బాలరాజు, బాలమణి, యాదగిరి, వేణు వందన, శ్రీనివాస్ పాల్గొన్నారు. లింగాలఘనపురం మండల కేంద్రంతోపాటు నెల్లుట్ల, కళ్లెం, కుందారం, జీడికల్, నేలపోగుల, వనపర్తి తదితర గ్రా మాల్లో అంబేద్కర్ విగ్రహాలకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, పోకల శంకరయ్య, గోసంగి కిష్టయ్య, కొల్లూరి శివకుమార్, కేమిడి యాదగిరి, కేమిడి కవితా వెంకటేశ్, ఎడ్ల రాజు, నీలం మోహన్, బిట్ల ఉప్పలయ్య, కేమిడి భిక్షపతి పాల్గొన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, కాంగ్రెస్‌తోపాటు వివిధ కుల సంఘాల నాయకులు నివాళులర్పించారు. కోమల్లలో మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, నాయకులు తాళ్లపల్లి కోమలత, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాం గ్రెస్ నాయకులు పాల్గొన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సీపీఎం, దళిత సంఘాల నాయకులు వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. చాగల్లులో చేపూరి ప్రభాకర్ అంబేద్క ర్ విగ్రహాన్ని ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే రాజ య్య మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల గణేశ్, లకావత్ చిరంజీవి, ఆకుల కుమార్, బాలరాజు, మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సురేశ్, పోగుల సారంగపాణి, కుంభం కుమార్, మార్కెట్ చైర్‌పర్సన్ జూలుకుంట్ల లావణ్య, శిరీష్ రెడ్డి, భాస్కుల సమ్మయ్య, చేపూరి కుమార్, మునిగల రమేశ్, కుందూరు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలం కూనూరులో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం చేశారు. జఫర్‌గఢ్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. పాలకుర్తి మండలం విస్నూరులో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని విశ్రాంత ఉపాధ్యాయులు చింతల వీరన్న, నెల్లుట్ల లక్ష్మీనర్సింహారావు, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, ఎస్సై దూలం పవన్‌కుమార్ ఆవిష్కరించారు. పాలకుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ కార్యాలయంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి నివాళులు అర్పించారు. బీజేపీ అధ్యక్షుడు మారం రవికుమార్, వేల్పుల దేవరాజుల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. చిల్పూరు మండలం చిన్నపెండ్యాలలో గ్రామ అధ్యక్షుడు ఇల్లందుల యాదగిరి, పల్లగుట్టలో చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, చిల్పూరు మండల ఇన్‌చార్జి బూర్ల శంకర్, నాయకులు కూరపాటి సాంబయ్య, కనకంటి నరేందర్, మాజీ సర్పంచ్‌లు మామిడాల లింగారెడ్డి, తాళ్లపెల్లి సమ్మయ్య, కర్నెకంటి వెంకటేశ్ పాల్గొన్నారు.

కూనూరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

నర్మెటలో నివాళులర్పిస్తున్న నాయకులు

లింగాలఘనపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ సంఘాల నాయకులు

కోమల్లలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పల్లగుట్టలో ప్రతిజ్ఞ చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలి రావాలి

జనగామ, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ) : ఈనెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి వద్ద నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ మేరకు మహాసభ వాల్‌పోస్టర్‌ను సోమవారం జనగామ పట్టణంలోని 21వ వార్డులో పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షులు మంగ రామకృష్ణ, నాయ కులు చిర్ర బీరయ్య, చిన్నం రాజు, మోటె కేశవులు, బాలమైన రమేశ్, బండ శ్రీశైలం, పర్శ సాయి మల్లయ్య, వాసం యాకూబ్, దాసరి రమేశ్, బాల్దే వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. సోమవారం మండల కేంద్రంలో సభ వాల్‌పోస్టర్‌ను రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మాజీ ఎంపీపీ బావండ్ల నాగజ్యోతికృష్ణంరాజు, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఎలా తరలివెళ్లామో అంతకు రెట్టింపుగా రజతోత్సవ సభకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మద్దికుంట రాధ, మండల నాయకులు దూడల కనుకయ్యగౌడ్, కల్లూరి అనిల్‌రెడ్డి, పర్వతం మధుప్రసాద్, ముశిని రాజుగౌడ్, గందమల్ల నరేందర్, షబ్బీర్, ఉపేందర్‌రెడ్డి, సిద్ధిరాములు, నర్సిరెడ్డి, ఆజాం, మల్లారెడ్డి, ఆజీం, సిద్ధిరాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఫిరోజ్, సిద్ధారెడ్డి, కిష్టయ్య, రాజిరెడ్డి, హనుమంతరెడ్డి, అంజయ్య, పుల్లయ్య పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి కొర్ర రాజేందర్‌నాయక్ పిలుపునిచ్చారు. మండలంలోని ఖిలాషాపురం, మంగళిబండాతండా, పొట్టిగుబ్బడి తండా, ఆంధ్రతండా, గిద్దెబండతండా, మేకలగట్టు గ్రామాల్లో సభ సన్నాహక సమావేశాలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమాల్లో జిట్టె వీరస్వామి, తిప్పారపు రమ్య, మమత, మడ్లపల్లి సునీత పాల్గొన్నారు.

జిల్లాలో 4,539 ఎకరాల్లో పంట నష్టం

అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనలో వివరాల వెల్లడి

జనగామ, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ) : అకాల వర్షం, వడగండ్ల వాన జిల్లా రైతాంగాన్ని నట్టేటముంచింది. వడగండ్లతో నష్టపోయిన ప్రాంతాల్లో సోమవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన చేసి బాధిత రైతులను ఓదార్చారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం కలెక్టర్ ఆదేశాలతో జిల్లా వ్యవసాయ, ఉద్యానవనశాఖల అధికారుల బృందాన్ని ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలనకు పంపింది. జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు రామారావు నాయక్, శ్రీధర్ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామాల్లో వరి పంట, మామిడితోటలు నష్టపోయిన బాధిత రైతులతో మాట్లాడి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జనగామ మండలం పెంబర్తి, సిద్దెంకి, లింగాలఘనపురం మండలం కల్లెంలో పంట నష్టపోయిన రైతులతో వీరు సమావేశమై పంట నష్టంపై ప్రాథమికంగా అంచనాలు రూపొందించారు. జిల్లాలో 4,539 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు లెక్కలు వేయగా, అందులో 4043 ఎకరాల్లో వరి పంటలు, 496 ఎకరాల్లో మామిడి తోటలకు నష్టం వాటిల్లినట్లు తేల్చారు. రైతుల వారీగా సమగ్ర సర్వే తర్వాత నివేదిక తయారు చేసి వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. చిల్పూరు మండలంలో 1010 ఎకరాల్లో వరి, దేవరుప్పుల మండలంలో 88 ఎకరాల్లో వరి, 4 ఎకరాల్లో మామిడి తోట, జనగామ మండలంలో 2291 ఎకరాల్లో వరి, 367 ఎకరాల్లో మామిడి కొడకండ్ల మండలంలో 74 ఎకరాల్లో వరి, లింగాలఘనపురం మండలంలో 240 ఎకరాల్లో వరి, 125 ఎకరాల్లో మామిడి, పాలకుర్తి మండలంలో 280 ఎకరాల్లో వరి, తరిగొప్పుల మండలంలో 60 ఎకరాలు పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. వీరి వెంట వ్యవసాయశాఖ ఏడీఏ వసంత, ఏవో వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రత్యూష తదితరులు ఉన్నారు.

లింగాలఘనపురం మండలం కళ్లెంలో రాలిన మామిడికాయలను పరిశీలిస్తున్న అధికారులు

పంట నష్టంపై అధికారుల పరిశీలన

లింగాలఘనపురం/చిల్పూరు : అకాల వర్షంతో లింగాలఘనపురం, చిల్పూరు మండలాల్లో జరిగిన పంట నష్టాన్ని వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. డీఏవో రామారావు నాయక్ మాట్లాడుతూ మండలంలో 240 ఎకరాల్లో వరి, 125 ఎకరాల్లో మామిడి తోటలు దెబ్బతిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన జిల్లా అధికారి శ్రీధర్, ఏడీఏ వసంత, సుగుణ, ఏవో వెంకటేశ్వర్లు, ఏఈవో ప్రత్యూష పాల్గొన్నారు. చిల్పూరు మండలంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, స్థానిక తహసీల్దార్ సరస్వతి, ఎంఆర్ఐ వినీత్‌కుమార్, ఏవో నజీరుద్దీన్, ఏఈవోలు వినయ్‌కుమార్, బుర్ర నర్సింహులు, ప్రవళిక పంట నష్టంపై సర్వే చేశారు.

బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి

జనగామ, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ) : బీసీల అభ్యున్నతి కోసం మన ఆలోచన సాధన సమితి పని చేస్తుందని ఆ సంఘం జిల్లా సమన్వయకర్త కన్న పరశురాములు అన్నారు. బీసీల కోసం ఈనెల 15న హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఆవిర్భావ సభ పోస్టర్, కరపత్రాన్ని సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మామిండ్ల ఆంజనేయులు, సిద్ధం శివకుమార్, పిట్టల సురేశ్, గునిగంటి రామకృష్ణ, గుజ్జుల కుమారస్వామి, కాగితాల అజయ్ సాగర్, నోముల శ్రావణ్, నవీన్ కుమార్, ఈశ్వర్ సాయి పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

చిల్పూరు, ఏప్రిల్ 14 : మండలంలోని చిన్నపెండ్యాల ప్రధాన చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించినట్లు అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు ఇల్లందుల సుదర్శన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు. త్వరలో విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగామ యాదగిరి, జీడి కొర్నేల్,ఇల్లందుల రాజు, ఇల్లందుల శ్రీకాంత్, చుక్క అరుణ్, ప్రభాకర్, రమేశ్, ఎల్లయ్య, ప్రశాంత్, అశోక్, శ్రీకాంత్, లింగం పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

జనగామ రూరల్ : వడగండ్ల వానకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిద్దెంకి, ఎల్లంల, పెంబర్తి, పసరమడ్ల గ్రామాల్లో వడగండ్లకు నష్టపోయిన పంటలను పరిశీలించారు. యాదగిరి మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు ఉపేందర్, గురిజాల లక్ష్మీనర్సింహారెడ్డి, మడిపల్లి సుధాకర్‌గౌడ్, బోళ్ల అంజయ్య, గాజుల నర్సయ్య, దుంబాల సుధాకర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పోషకాహార లోపంతో అనారోగ్య సమస్యలు

దేవరుప్పుల, ఏప్రిల్ 14: పోషకాహారంలో లోపాల వల్లే చిన్నారులు, గర్భిణులు అనారోగ్యానికి గురవుతున్నారని అంగన్‌వాడీ టీచర్ గండిపల్లి రామతార అన్నారు. మండలంలోని పడమటి తండా అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కారు ఢీకొని బాలుడికి తీవ్రగాయాలు

దేవరుప్పుల, ఏప్రిల్ 14: మండలంలోని కోలుకొండలో కారు ఢీకొని బాలుడు కన్నెబోయిన శ్రీవిష్ణు తీవ్రంగా గాయపడ్డాడు. సోమవారం ఉదయం రోడ్డు దాటుతుండగా జనగామ నుంచి వస్తున్న కారు ఢీకొంది. దీంతో శ్రీవిష్ణు గాయపడగా బాధితుడి తండ్రి కన్నెబోయిన దామోదర్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో బాలుడిని చికిత్స కోసం హైదరాబాద్‌లోని దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.